## 'అమరజీవి' పొట్టి శ్రీరాములు



వైసీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు

**తిరువూరు, డిసెంబర్ 15 (ఆంధ్ర ప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణ చేసిన 'అమరజీవి' పొట్టి శ్రీరాములు అని తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి చైర్పర్సన్ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కు పొట్టి శ్రీరాములు ఎనలేని కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు గాందేయవాదని, మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింస హరిజనోదరణకు జీవితాంతం కృషిచేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కస్తూరిబాయి పేర్కొన్నారు. నేటితరం రాజకీయ నాయకులు పొట్టి శ్రీరాములు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు కోఆప్షన్ సభ్యులు గుంటూరు మస్తాన్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ పార్టీ నాయకులు దత్తం నాగేశ్వరరావు కాలసాని గోపాల నాగేశ్వరరావు అంజన్ ప్రసాద్ పరసా నెహ్రూ జాకీర్ రాజ్ మహమ్మద్ టి వేణు ఎం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేం



పొట్టిశ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న సభ్యులు

**గంపలగూడెం, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలో మరియు పెనుగొలను, ఊటుకూరు గ్రామాల్లో నిర్వహించారు గంపలగూడెంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఊటుకూరులో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మరియు పెనుగొలనులో షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన పోరాటం మరువలేనిదని అన్నారు త్యాగమూర్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు కూటమి ప్రభుత్వం ఈ వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ నాయకులు వి.కృష్ణారావు, కె.రవికుమార్, కె.నరసింహారావు, సిహెచ్. హనుమంతరావు, వి.సుజాత, పి.సర్వేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, వి.ఫణి కుమార్, వి.మురళి, కె.నాగేంద్రరావు, గ్రంధాలయాధికారిని శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఈ సీజన్‌ను ప్లాటినం లవ్ బ్యాండ్స్‌తో సెలబ్రేట్ చేసుకోండి

**విజయవాడ, డిసెంబర్ 15(ఆంధ్ర ప్రభ):** చలికాలంలో స్వచ్ఛమైన గాలి ప్రేమతో నిండిపోతుంది. ఈ కాలం ప్రత్యేక బంధాలను ఆనందంగా జరుపుకునే వేదికగా మారుతుంది. అది పెళ్ళి కావచ్చు, వార్షికోత్సవం కావచ్చు, ఇంకా ఏదైనా కావచ్చు, ప్రేమ అనేది అందమైన రూపాలలో విరబూస్తూ ఉంటుంది. ఈ రోజుల్లో జంటలు తమ ప్రేమను సంప్రదాయాలకు తలొగ్గకుండా స్వతంత్రంగా ఆస్వాదిస్తూ ఉన్నారు. సందేహాలు, భయాలు వీడి తమ ప్రేమను చాటుకుంటున్నారు. ఒకరికి ఒకరు గౌరవించుకుంటూ తమ భవిష్యత్తుకు పునాది వేసుకుంటున్నారు. ఈ విశేషమైన క్షణాలను విశిష్టంగా జరుపుకోవడానికి ఉన్న ఏకైక లోహం ప్లాటినం ఇది బంధం ఎంత విలువైనదో గుర్తు చేసే అరుదైన లోహం.

## వేడుకగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** పట్టణంలోని నాగలింగేశ్వర స్వామి వారి ఆలయంలో వేడుకగా ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం వేదమంత్రాల నడుమ నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పదో ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు మంగు సాయిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పవన్ కుమార్ శర్మ స్వామి వారికి విశేష అభిషేకాలు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి శాంతి కల్యాణం హెూమం పూర్ణాహుతి కార్యక్రమాలు ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. ఆర్యవైశ్య ప్రముఖులు కాకరపర్తి వెంకట రమేష్ సౌజన్య దంపతులు, హైదరాబాదుకు చెందిన ప్రముఖ సి ఏ చేవూరు శ్రీనివాసరావు మానస దంపతులు కళ్యాణ క్రతువుల్లో పాల్గొన్నారు. గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ సద్గురు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి కళ్యాణ వేడుకల్లో, విశేష పూజలు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

- సురక్షితమైన క్షేమకరమైన ప్రయాణాన్ని అందిస్తాం
- టవర్ లైన్ రోడ్డు, బందరు రోడ్డు విస్తరణ పనులపై సమావేశం
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ మోహన్



ఎమ్మెల్యే, నాయకులతో కలిసి చర్చిస్తున్న ఎంపీ కేశినేని శివానాథ్

**విజయవాడ, ఆంధ్ర ప్రభ :** రహదారులను విస్తరించి వాటిని అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రజలకు సౌకర్యవంతమైన, క్షేమకరమైన ప్రయాణాలను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని టవర్ లైన్ రోడ్డు విస్తరణ పనులపై ఆదివారం స్థల యజమానులు, కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నిటినీ అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని ప్రధాన, అంతర్గత రహదారుల పైన గుంతలు లేకుండా చేయడానికి రూ.861 కోట్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని చెప్పారు. నంబర్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలో ఈ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విజయవాడ పార్లమెంటునియోజకవర్గ పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదారులపై ఉన్న గుంతలు పూడ్చే పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నగరానికి తలమానికంగా ఉండే టవర్ లైన్ రోడ్డును ఇప్పటికే చాలా భాగం అభివృద్ధి చేశామని మిగిలిన కొద్ది భాగం అభివృద్ధి చేయడం ద్వారా ఈ రోడ్డు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్టు అవుతుందన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ టవర్ లైన్ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. స్థల యజమానులు బాండ్లుఅడుగుతున్నారని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశించారు. బందరు రోడ్డు విస్తరణ పనులపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని చెప్పారు. బందరు రోడ్డు విస్తరణపై న్యాయస్థానాన్ని ఆశ్రయించిన స్థల యజమానులతో మాట్లాడి వారికి కూడా నష్టపరిహారం అందజేసి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, వల్లూరు అఖిల్, కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి జీవీఎస్ వీ ప్రసాద్, ఏసీపీ మోహన్ బాబు, ట్రాఫిక్ సీఐ రవికిరణ్, గద్దె రమేష్ పాల్గొన్నారు.

## విద్యా విజ్ఞాన నూతన భవనం ప్రారంభం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోండా ఉమా

**సత్యనారాయణపురం, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ) :** సెంట్రల్ నియోజకవర్గంలోని 27వ డివిజన్ గులాబీ తోట బిఆర్‌టీఎస్ రోడ్డు సమీపంలో ఉన్న తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవనాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తూర్పు కాపు సామాజిక వర్గం ఎంతో చరిత్ర కలిగినదని, ఈ సామాజిక వర్గం మిగతా సామాజిక వర్గాలకు తోడ్పాటు అందించడమే కాకుండా సమాజ శ్రేయస్సు ద్వారా ముందుకు పోతా ఉంటారని, మీరు ఎక్కువగా ఉత్తరాంధ్ర నుంచి వలస వచ్చిన వారితో పాటు ఇక్కడ ఏళ్ల తరబడి నివసిస్తున్నటువంటి వారు అందరూ కూడా మాకు అత్యంత సన్నిహితంగా ఉన్నారని... వీరు అనేక ఏళ్లగా ఉన్న శుభకార్యాలు జరిగిన, పెళ్లిళ్లు జరిగిన, వీరి చదువు కోసం కానీ ఇతర ఇతర అవసరాలకు ఎటువంటి సౌకర్యాలు లేనటువంటి పరిస్థితులలో, గతంలో కూడా తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ...3 కోట్ల రూపాయలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆదివారం ఇక్కడ విద్యా విజ్ఞాన భవనాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అని, ఈ సామాజిక వర్గానికి సంబంధించినటువంటి ఏ శుభకార్యమైన వారి పిల్లల అభ్యున్నత కోసం ఈ భవనం పూర్తిస్థాయిలో అన్ని సదుపాయాలను నియోజకవర్గ శాసన సభ్యులుగా అందిస్తానని బొండా ఉమా తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వీరమాచినేని లలిత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, అధ్యక్షులు కోన శ్రీహరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఇజ్జడ బాబ్జి, ట్రెజరర్ రామారావు, జనరల్ సెక్రటరీ చింత చిన్న, చీమల రమణ, న్యాయ సలహాదారుడు కునుకు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు



**గవర్నర్పేట, డిశంబరు 15 (ఆంధ్రప్రభ) :** మార్గశిర మాసం పౌర్ణమి వేళ. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులైన త్రిమూర్తుల స్వరూపమేదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ఆదివారం లెనిన్ సెంటర్లోని ఓం శ్రీ షిర్డినాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో భక్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో భక్తులు ముక్కోటి దేవతల అవతారంగా భావించే దత్తాత్రేయుడి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం దత్తాత్రేయుడిని పూజించడం వల్ల సకల దోషాలు తొలగిపోయి, కోరికలన్నీ నెరవేరతాయని, సంతానం కోసం ఎదురుచూసే వారికి దత్తాత్రేయుడిని ఆరాధించడం వల్ల శుభప్రదంగా ఉంటుందని, సకల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందన్న నమ్మకంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512131 | గురుముచ్ యోగేంద్ర | తండ్రి గురుముచ్ శ్రీను | 3-349, ఆర్‌సిఎం చర్చి, న్యూ ఎస్సీ కాలనీ, ముచ్చింతల @ బోడపావు ముచ్చింతల, కృష్ణ, తెలంగాణ 521190 | 25-06-2024 | 149,170.33 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్